






## బీఆర్ఎస్ అభ్యర్థి వనం లతా వెంకటేశంను గెలిపించండి

**మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 05:** 10 వార్డు అభ్యర్థి వనం లతా వెంకటేష్ ను ఎన్నికల్లో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి కోరారు. గురువారం అభ్యర్థి లతా వెంకటేష్ తో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారంటీ లను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. లత ను గెలిపిస్తే వార్డు అభివృద్ధి చెందుతుందా న్నారు. అభ్యర్థి లత మాట్లాడుతూ తనను గెలిపించండి కాలానిని అభివృద్ధి చేసి చూపిస్తా నని తెలిపారు. పద్మ దేవేందర్ రెడ్డి సూచనలతొ అభివృద్ధి కి బాటలు వేస్తామన్నారు. 10వ వార్డు అభ్యర్థిగా ఎన్నికల్లో విజయం సాధించి పద్మక్కకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని అభ్యర్థి లతా వెంకటేశం తెలిపారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రతి సమస్యకు తక్షణ పరిష్కారం చూపేం దుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా నని ఆమె పేర్కొన్నారు. గోపాలకృష్ణ, నాయక్, పోచయ్య, నర్సిములు, కృష్ణ, సాయిలు, తదితరులు ఉన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

### 6వ వార్డు అభ్యర్థి హారిక నర్సింగరావు



**మెదక్ టౌన్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 05:** చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 6. వార్డు అభ్యర్థి కొడకంటి హారిక నర్సింగరావు కోరారు. గురువారం నాడు వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అందరికీ సముచిత న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. గత పాలకులు నీళ్లు ,నిధులు, నియామకాల పేరుతో అక్రమాలకు పాల్పడి వేల కోట్లు దండుకున్నారని ఆరోపించారు , సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ తో పాటుసన్న బియ్యం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దే నని తెలిపారు. ప్రచారం లో నాయకులు మ్యాడం బాలకృష్ణ, బొజ్జ పవన్, హాఫిజ్,రామస్వామి, శంకర్, రాంరెడ్డి, తదితరులు ఉన్నారు.

## రామాయంపేట దిగజార్చిన కాంగ్రెస్, బిఆర్ఎస్

రెండు ప్రభుత్వాలు వచ్చిన మార్పులేని రామాయంపేట,,,,,

రెవెన్యూ డివిజన్ వచ్చిన ఆర్డిఓ దిక్కులేదు

బిజెపి ప్రభుత్వం రైతులకు అండ కిసాన్ బీమా ఎరువుల సరఫరా

పనికిరాని కాంగ్రెస్కు పాడైపోయిన టిఆర్ఎస్కు ఓటు దండగ

బిజెపి కార్యకర్తలపై గుండాయిజం చేస్తే తిహరి జైలుకే

-పాతాళానికి తొక్కేయడమే కాకుండా అడ్రస్ లేకుండా చేస్తాం

-పద్మాదేవేందర్ రెడ్డి రామాయంపేట కు శాపం వచ్చినవన్నీ హరీష్ రావుకు అందించింది

-పీఠంపై బీజేపీ జెండా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావుల గర్జన



**రామాయంపేట ప్రజా జ్యోతి ఫిబ్రవరి 5** రామాయంపేట ను దిగజార్చింది టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ ప్రభుత్వాలని అధికారాన్ని చలాన్చి అభివృద్ధిని వదిలేసారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు ఆయన రామాయంపేట పట్టణంలో వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల సభలో పెద్ద ఎత్తున కార్యకర్తలు ప్రజలు కిక్కిరిసిన సభలోమాట్లాడుతూ రామాయంపేటకు తన అనుబంధం వాసిరెడ్డి నీ గెలిపించిన నుండి కొనసాగుతున్నదని రామయంపేట ప్రజలు కమలాన్ని తమ హృదయానికి అతుకున్నారని గుర్తు చేశారు రామాయంపేట లో ఎన్ని ఇచ్చిందని ఇందిరమ్మ పేరు పెట్టుకొని కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందన్నారు. గత పది సంవత్సరాల కున్న వాతావరణమే ఇప్పటికి కనిపిస్తుంది అన్నారు. అధికారంలోకి వచ్చి ఏం చేసిందో ప్రజలే చెప్పాలని అన్నారు. ఆడపడుచులకు 2500 ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని అబద్దాల ప్రభుత్వం నడుపుతున్నాడు. అన్నారు రైతుల కోసం బిజెపి ప్రభుత్వం అనేక సేవా కార్యక్రమాలు పథకాలను చేస్తుందన్నారు కిసాన్ బీమా యోజన ప్రతి పౌరునికి జీవిత బీమా లకు ప్రభుత్వం తపాలా కార్యాలయం ద్వారా ఆరోగ్య బీమా కూడా ఇస్తుందన్నారు. ఎరువుల సబ్సిడీ ఇచ్చి రైతులకు పంటలను పండించడానికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ పట్టణం నియోజకవర్గాన్ని పూర్తిగా సర్వనాశనం చేశారన్నారు. ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి సొంత మండలం అయిన రామాయంపేట ను పాతాళానికి పంపించిన ఘనత పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. హరీష్ రావుకు మెదక్ నిధులు రామాయంపేట నిధులు సాగనంపిన ఘనత ఆమెది అన్నారు. ఎక్కడ కూడా రోడ్లు కానీ పట్టణ వీధుల్లో సిసి రోడ్లు కూడా పదేళ్ల కాలంలో సర్పంచ్ మరియు మున్సిపాలిటీ అధికారంలో ఉన్న బి ఆర్ఎస్ స్థానిక నాయకులు అధికారంతోపాటు అహంకారంతో అనేక చర్యలకు పాల్పడడం దారుణం అన్నారు. క్రిమినల్ కేసుల్లో ఉండి కూడా ఇప్పటికి కూడా బిజెపి కార్యకర్తలపై ఇతరులపై దాడులకు బెదిరింపులకు పాలు పడడం బిజెపి నాయకులు చూస్తూ ఊరుకోవడం జరగదన్నారు. అవసరమైతే తరిమి తరిమి కొట్టడం జరుగుతుందన్నారు. మళ్లీ క్రిమినల్ కేసులు తోపాటు తిహారి జైలుకు పంపి చిప్పకూడు తినిపిస్తామన్నారు. జాగ్రత్తగా వ్యవహరించకుంటే వారికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు బి ఆర్ఎస్ పార్టీ నమ్ముకున్న వారికి కూడా గొంతు కోసే వైనం ఒక బి ఆర్ఎస్ నాయకునికి అందులో బీసీ నాయకునికి అన్యాయం జరగడం శోచనీయమన్నారు డబ్బులున్న క్యాండిట్లనే ఎన్నుకొని డబ్బులు దండుకొని టిఆర్ఎస్ గెలవడం గతంలో అధికారం ఉండి గొండాగిరి చేసి ఉన్నారని తెలుస్తుంది. అన్నారు వారికి తగిన గుణపాఠం చెప్పక తప్పదు అన్నారు. ఎక్కడ రామాయంపేట అభివృద్ధి ఎక్కడ కనిపిస్తుందన్నారు. సిద్దిపేట పనికిరాని కోమటి చెరువును పర్యాటక కేంద్రంగా కోట్లతో అభివృద్ధి చేసిన హరీష్ రావు దత్తత తీసుకున్న రామాయంపేటలో మల్లెచెరువు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. పద్మా దేవేందర్ రెడ్డి కి హరీష్ రావుకు కంపు కొట్టలేదని ప్రశ్నించారు కోమటి చెరువు పెట్టిన నిధులతో ఒక్క శాతం నిధులు మల్లెచెరుకు పెడితే మల్లెల వాసన వస్తుందని తెలవదు అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు దొంగలే అని గుర్తించాలని బిజెపి కమలం వాసన వెదజల్లుతున్నదన్నారు. ప్రతి బిజెపి బలంగా గెలుపు సాధించడం తప్పదు అన్నారు. తమ అభ్యర్థులను గెలిపించడమే కాకుండా మున్సిపల్ పీఠంపై బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేశం గౌడ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు పట్టణ బిజెపి అధ్యక్షులు శీలంఅవినాష్ రెడ్డి మాజీ బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ నందా రెడ్డి దయానంద రెడ్డి గొల్లపల్లి నవీన్ గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు జంగంపల్లి శంకర్ గౌడ్ వెలుముల సిద్ధ రాములు నక్క సిద్ధ రాములు మామయ్య రవీందర్ నవత్ నాగేష్ నవ్వత్ రాజు చింతల శేఖర్ అక్కల కనకరాజు బండి గిరి రామాయంపేట బిజెపి 12 మంది కౌన్సిలర్ అభ్యర్థులు మండల సర్పంచులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మంత్రి సహకారంతో వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**అందోలు, ఫిబ్రవరి05, (ప్రజాజ్యోతి):** మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో 9వ వార్డును అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎన్నికల్లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా మీనా సునీల్ కుమార్ వార్డు ప్రజలతో అన్నారు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో మంత్రి దామోదర రాజనర్సింహా చేపట్టిన పనులను వివరిస్తూ 9వ వార్డులో మీనా సునీల్ కుమార్ బుధవారం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులను కలుస్తూ వార్డు అభివృద్ధి కోసం చేపట్టబోయే పనులను వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో 9వ వార్డును అందోలు జోగిపేట మున్సిపాలిటీ కి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. రైతు కుటుంబానికి చెందిన తనకు వార్డు ప్రజల సాధక బాధకాలు తెలుసన్నారు. వార్డులో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇస్తూ మంత్రి దామోదర రాజనర్సింహా సహకారంతో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి వార్డులో అభివృద్ధి పనులు జరిపిస్తానని, వార్డు ప్రజలు తనను ఆశీర్వదించి కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తుపాకుల సునీల్ కుమార్ అనుచరులు పాల్గొన్నారు.

## పుర పోరులో జోరుగా ఇంటింటి ప్రచారం

### -5 వ వార్డు అభ్యర్థి రాగి అశోక్



**మెదక్ టౌన్ ప్రజాజ్యోతి, ఫిబ్రవరి 5 :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 5వ వార్డు అభ్యర్థి రాగి అశోక్ తన ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. గురువారం వార్డులోని ప్రతి కాలనీ, వీధిలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలిసి తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. స్థానిక సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకుంటున్నారు. స్థానిక ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావు సహకారం తో వార్డు అభివృద్ధి చేస్తానని తెలిపారు.ప్రచారం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మాట్లాడుతూ ఇది వరకు మాజీ వైస్ చైర్మన్ గా చేసిన అనుభవం ఉన్నందున పనులను, సమస్యలను సులువుగా పరిష్కరిస్తా రాని పేర్కొన్నారు. ప్రచారం లో మల్కాజిగిరి గాతమ్ నగర్ 141డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైనాలా ప్రవీణ్, మైనార్టీ అధ్యక్షులు ఎండీ పరిరోద్దీన్, అజార్,పెట్లోళ్ల శ్రీను, రాం రెడ్డి, పాల్గొన్నారు.

## గులాబీ జెండా ఎగరడం ఖాయం..

### - బీఆర్ఎస్ 1వ వార్డు అభ్యర్థి హేమ చంద్ర శేఖర్ .



డోర్నకల్ మున్సిపాలిటీ ఎన్ని కల్లో మొదటి వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొండేటి హేమ చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయ కులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వ హించారు..ఈ సందర్భంగా హేమ చంద్ర శేఖర్ మాట్లాడుతూ.. గతంలో 1 వార్డు లో స్థానిక ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశానని చెప్పారు.. మొదటి వార్డు లో పుట్టి పెరిగానని ఇక్కడ సమస్యలు నాకు బాగా తెలుసునని చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థి మొదటి వార్డులో సమస్యలపై అవగాహన లేదని చెప్పారు.గతంలో మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, మంజూరు చేసిన నిధులతో మొదటి వార్డు అబివృద్ధి చెందిందని తెలిపారు.. మీ బిడ్డగా ఆశీర్వదించి స్థానిక ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు యువత ప్రజలు తదితరులు పాల్గొన్నారు

### ఇప్పటికే మోసపోయాం..

# మళ్లీమళ్లీ మోసపోవద్దు



**-సూర్యాపేట పట్టణంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం**

**-రేవంత్ అజ్ఞానంతో చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలి**

**బిఆర్ఎస్ నేత, మాజీ జగదీష్‌రెడ్డి పిలుపు**

**సూర్యాపేట,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి:** మోసపోతే గోసపడతామని కేసీఆర్ ఎన్నోసార్లు చెప్పిండు. కాంగ్రెస్ మాయగాళ్ళను నమ్మినందుకు నట్టేట ముంచిండ్రు. మరోసారి మోసపోకుండా జాగ్రత్త పడాలి. మున్సిపల్ ఎన్నికల్లో అరాచక కాంగ్రెస్‌ను ఓడించాలి. అభివృద్ధికి కేరాఫ్‌గా ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టంకట్టాలి. సూర్యాపేట మున్సిపాలిటీలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ధీమా వ్యక్తంచేశారు.పుట్టుకతో అజ్ఞానం ఉంటే జ్ఞానం పెరగదని, అందుకు రేవంత్‌రెడ్డే ఉదాహరణ అని జగదీష్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ సభలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్తే అందరికీ జ్ఞానం పెరుగుతదని, కానీ రేవంత్‌రెడ్డికి ఉన్న జ్ఞానం పోయిందని అన్నారు. సీఎం స్థాయికి తగ్గట్టుగా కాకుండా దిగజారి మాట్లాడుతున్నాడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సమస్యల మీద మాట్లాడకుండా బూతులు వ్లలెవేస్తు న్నడని, ప్రజలకు ఎం చేస్తాడో చెప్పకుండా అర్థంలేని ఆరోపణలు చేయడం సరికాదని జగదీష్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన మోసాలను కప్పిపుచ్చేలా రేవంత్ రోత మాటలు మాట్లాడుతున్నారని, గాంధీలా ఆమరణదీక్ష చేసి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌ను స్వాతంత్ర్యం÷-ర తెచ్చిన గాంధీతో పోలుస్తూ తెలంగాణ ప్రజలు జాతిపిత అంటున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డికి గతంలో చంద్రబాబు, ఇప్పుడు సోనియా జాతిపితలని, భవిష్యత్తులో మోడీ కూడా జాతిపిత అవుతారేమోనని ఎద్దేవా చేశారు.'రేవంత్ అజ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడు. నల్గొండ జిల్లా పర్యటనలో నిబంధనలకు వ్యతిరేకంగా రేవంత్ శంకుస్థాపనలు చేశాడు. సీఎం జిల్లాకు వస్తే ఏదో ప్రకటిస్తారని ప్రజలు ఆశిస్తారు. కానీ స్థాయి పెరిగినా అవే బూతులు. అర్థంలేని ఆరోపణలు. సీఎం గా రెండేళ్లు గడిచినా రోజురోజుకు సంస్కారహీనత పెరిగిపోతుంది. ఉన్న సమస్యలను పక్కనపెట్టి ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నడు. కాంగ్రెస్ సభల్లో ఆయన రోత మాటలతో బిఆర్ఎస్ కు మరింత బలం పెరుగు తున్నది. కాంగ్రెస్ ది బాగుచేసే పనికాదు చెడగొట్టే పనే' అని జగదీష్‌రెడ్డి విమర్శించారు. 'కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధిని ఆగం చేస్తున్నరు. అభివృద్ధితోపాటు పదేండ్లలో పెంచిన పచ్చదనాన్ని ఎండబెడుతున్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి మోసపోయిండ్రని అన్నారు.

## 11వార్డు గెలుపు దిశగా బోబ్బల సంధ్య వెంకటేష్ ప్రచారం .



**డోర్నకల్ ఫిబ్రవరి 5 ప్రజా జ్యోతి:-** డోర్నకల్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా 11, వార్డు అభ్యర్థి బొబ్బల సంధ్య, వెంకటేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి గురువారం ఇంటింటికీ ప్రచారం చేశారు..ఈ సందర్భంగా సంధ్య వెంకటేష్, మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు 11 వార్డు లో జరుగుతున్న అభివృద్ధి పనులు చూసి మీ బిడ్డగా ఆశీర్వదించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనలతో రాజకీయాల్లోకి వస్తున్నామని 11 వార్డు అబివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని చెప్పారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇచ్చి సేవ భాగ్యం కల్పించండి



**మరిపెడ,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి) :** ఒక్కసారి అవకాశం ఇచ్చి సేవ చేసే భాగ్యం కల్పించండి మీ రుణం తీర్చుకుంటానని బిఆర్ఎస్ బలపరచిన అభ్యర్థి జాటోత్ బాలాజీ అన్నారు. గురువారం ఆయన మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తానని హామీ ఇచ్చారు.వార్డులోని సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సేవే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.సమస్యలపై నిరంతరం పోరాడుతూ వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.మున్సిపల్ ఎన్నికల్లో తమకు అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి గెలిపించాలని వార్డు ప్రజలను విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారం,ఆశీర్వాదంతో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అజ్మీర హరినాయక్,గుగులోత్ లాల్ సింగ్, జాటోతు హనుమ,ధరావత్ శ్రీను, రమేష్,ధరావత్ నరేష్,రాజు,స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో ఉంటే కాంగ్రెస్‌కు ప్రచారమేంటి?

**గద్వాల,ఫిబ్రవరి5(ప్రజాజ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచి కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి బరితెగించారు. బీఆర్ఎస్ అనర్హత పిటిషన్ వేస్తే.. తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని, పార్టీ ఫిరాయించలేదని చెప్పుకున్న కృష్ణమోహన్‌రెడ్డి.. ఇప్పుడు కాంగ్రెస్ తరఫున ప్రచారం చేస్తున్నాడని స్థానిక బిఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. స్పీకర్ అనర్హత పిటిషన్‌ను కొట్టేయడంతో గద్వాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్






ప్రచారాన్ని భుజానికి ఎత్తుకుని తిరుగుతున్నారు.ఇవాళ మున్సిపాలిటీలో తిరుగుతూ కాంగ్రెస్ కరపత్రాలను ఓటర్లకు పంచుతున్నారు. కాంగ్రెస్ పార్టీకే ఓటేయమని ఓటర్లను అడుగుతున్నారు. నిన్న మొన్నటి వరకు అంటి ముట్టనట్లు ఉన్న బండ్ల ఇవాళ బరితెగించి హస్తం గుర్తు ఉన్న కరపత్రాలను బహిరంగంగా పంచడం చర్చనీయాంశంగా మారింది. స్పీకర్ ఇప్పుడైనా కళ్ళు తెరిచి ఫిరాయింపు ఎమ్మెల్యేపై బండ్లపై చర్య తీసుకోవాలని బీఆర్ఎస్ శ్రేణులు డిమాండ్ చేస్తున్నాయి.

## కేతకీ సంగమేశ్వర ఆలయంలో దళారుల దౌర్జన్యం

**-అనధికార పూజారుల ఆగడాలు**
**-ఎండోమెంట్ అధికారుల నిర్లక్ష్యం**
**-చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీటీసీ డిమాండ్**



**జహీరాబాద్, ఫిబ్రవరి 05( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం కేతకీ సంగమేశ్వర ఆలయంలో కొంతమంది దళారులు, అనధికార పూజారులు అడ్డగోలుగా వ్యవహరిస్తూ భక్తులను వేధిస్తున్నారని ఝరాసంగం మాజీ ఎంపీటీసీ రజిని ప్రియ సంతోష్ పటేల్ తీవ్రంగా ఆరోపించారు. పూజల పేరుతో భక్తుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ, రసీదులు ఇవ్వకుండా ఆలయ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనధికార పూజారులు అభిషేకాలు, అర్చనలు, గుండం పూజలు, వాహన పూజలు, నిత్యాన్నదానం పేరుతో సొమ్ము కాజేస్తూ గుండాయిజానికి పాల్పడుతున్నా ఎండోమెంట్ యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల అండదండలతో వీరు మరింత రెచ్చిపోతున్నారని ఆరోపించారు. గురువారం ఆలయంలో జరిగిన సంఘటనే ఇందుకు నిదర్శనమని తెలిపారు. గుండం పూజ పేరుతో ఒక అనధికార దళారి పూజారి భక్తుల వద్ద నుంచి రసీదు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేస్తూ ఇబ్బందులు కలిగించడంతో, భక్తులు ఆలయ చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో చైర్మన్ మరియు అనధికార దళారి పూజారి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇలాంటి అనధికార దళారులు, పూజారులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, ఆలయంలో పూజలు పూర్తిగా రసీదు విధానంలోనే నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఎండోమెంట్ అధికారులను రజిని ప్రియ సంతోష్ పటేల్ డిమాండ్ చేశారు.

## 24వ వార్డు బిజెపి అభ్యర్థి పాలెంకర్ పద్మ ఇంటింటి ప్రచారం



**జహీరాబాద్ ఫిబ్రవరి 05 ( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ జహీరాబాద్ పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల కాంతి రెడ్డి హమాలి కాలనీలో బాలాజీ నగర్ గురువారం నాడు 24వ వార్డు బీజేపీ అభ్యర్థి పాలెంకర్ పద్మ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె ప్రజలను కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను గమనించి ఓటు వేయమని కోరుతూ, గెలిస్తే వార్డు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలను కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయండి అని ఆకర్షించారు. అలాగే కాలనీలో రోడ్లు, వృద్ధులకు వృద్ధాప్య పింఛన్లు, ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు కాలనీవాసులు మహిళలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారంలో దూసుకు పోతున్నారు.

## అభ్యర్థి సులోచన కృష్ణను గెలిపించండి

### 21వ వార్డులో ముమ్మర ప్రచారం చేసిన పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 05:** పట్టణం లోని 21 వ వార్డు అభ్యర్థి ధర్మ గల్ల సులోచన కృష్ణ ను భారీ మెజారిటీ తొ గెలిపించాలని మాజీ డిప్యూటీ స్పీకర్, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పద్మ దేవేందర్ రెడ్డి కోరారు. గురువారం అభ్యర్థి తొ కలిసి పద్మ దేవేందర్ రెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు.కారు గుర్తుకు ఓటేసి సులోచన ను గెలిపిస్తే కాలనిలో అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందన్నారు. అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి 6 గ్యారంటీ లను హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు.మహిళా లకు గృహజ్యోతి కింద ఇవ్వాల్సిన 2500/- ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రచారం లో అస్గర్ అలీ, బండ నరేందర్, సలాం, కృష్ణ గౌడ్, దినేష్, విజయ్, శంకర్, కిరణ్, మహేందర్, రాజు, మీ రఫాల్ అలీ, మహేష్ పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్



**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 05:** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం మెదక్ పట్టణంలోని 5,6,7,8,9,10 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు మామిళ్ళ. ఆంజనేయులు, మాయ.అనురాధ శ్రీనివాస్, మాయ. గంగామణి మల్లేశం,జుబేర్ అహ్మద్, వనం. లత వెంకటేష్ లకు మద్దతుగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే రెండేళ్లు గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, అందువల్ల కాంగ్రెస్కు ఈ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదన్నారు.ఆరు గ్యారెంటీల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మా అక్క చెల్లెళ్లకు రూ.2,500 జీవన భృతి, పెన్షన్ల పెంపు జరగలేదన్నారు. పంటల సాగుకు కేసీఆర్ హయంలో నిరంతరంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేసామని,ప్రస్తుతం 12 గంటలు కూడా సక్రమంగా రావడం లేదని వివరించారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. నేను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. కానీ రెండేళ్లలోనే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎప్పుడు రాలేద ని పేర్కొన్నారు. మెదక్ మున్సిపల్ లో బి ఆర్ ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, పట్టణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజాగౌడ్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, వార్డ్ ఇన్చార్జిలు గట్టయ్య,షాకీర్, ప్రభాకర్, పాల్గొన్నారు.

## పదో వార్డులో ఎనిశెట్టి శ్రీవాణి ఇంటింటి ప్రచారం



**ప్రజా జ్యోతి రామయంపేట్ ఫిబ్రవరి 5 :** ప్రభుత్వ పథకాలు తన వెనుక ద్వారా అందరికీ అందుతాయి అని పదో వాడు ఎ ని సెట్ శ్రీవాణి కాంగ్రెస్ అభ్యర్థి అన్నారు ఆమె గురువారం 10వ వార్డులోని ఉప్పరి బస్తిలో ముమ్మర ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ద్వారానే అభివృద్ధి కొనసాగుతుందని కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇలాంటి కార్యక్రమాలు కాంగ్రెస్ మాత్రమే చేస్తుందన్నారు మున్సిపాలిటీ గెలుపు వల్ల సిసి రోడ్లు శాంటేజర్ కార్యక్రమాలను అద్భుతంగా నిర్వహిస్తామన్నారు కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఎంసెట్ అశోక్ యాద నాగరాజు మాజీ నిజాంపేట ఎంపీపీ సిద్దరాములు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**అందోలు, ఫిబ్రవరి05 (ప్రజాజ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నియామ వారిని అధిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జోగి పేట సిఐ అనిల్ కుమార్ హెచ్చరించారు. అందోల్- జోగిపేట మున్ని పాలిటీలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా పోటీలో ఉన్న కౌన్సిలర్ అభ్యర్థుల అవగాహన కోసం నిర్వహించిన సదస్సులో అనిల్ కుమార్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా జరిగేందుకు వివిధ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు సహకరించాలని తెలిపారు. అంతకు ముందు మున్సిపల్ కమిషనర్ రవిందర్ అభ్యర్థుల ఎన్నికల ఖర్చు నిర్వహణ అంశంపై పలు సూచనలు చేశారు. కార్యక్రమములో సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్, ఎన్నికల వ్యయ పరిశీలకులు పి. శ్రీనివాస్, డి.టి అనుదీప్, యం పి డి వో రవిశంకర్, నోడల్ ఆఫీసర్ బిక్షపతి, లక్ష్మీనారాయణ లు పాల్గొన్నారు.

### మహిళా సమైక్య

## భవనానికి భూమి పూజ

### మండల సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్



**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి5:** మండల కేం ద్రం కౌడిపల్లిలో నూత నంగా మంజూరైన మహి ళా సమైక్య భవనానికి గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చారు. పంచాయతీ పరిధిలోని బతుకమ్మ తండాలో ఉన్న ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ తన పాలకవర్గంతో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, మహిళా సమైక్య భవనం డ్వాక్రా గ్రూప్ మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ ఏపీవో పుణ్యదాస్ పంచాయతీరాజ్ ఏఈ మారుతి, ఉప సర్పంచ్ శ్వేతా మల్లికార్జున గౌడ్ వార్డు సభ్యులు మక్బూల్, దేవేందర్, లక్ష్మీ శరత్ కుమార్ మురళి నాయక్, రమేష్ నాయక్, సీసీలు రమేష్ సబిత రజిత వివో ఏ లాల్య యేసు గ్రామ సంఘం అధ్యక్షురాలు రాధిక గ్రామ సంఘం అధ్యక్షురాలు పూర్ణిమ పంచాయితీ కార్యదర్శి వెంకటేశం నాయకులు మల్లేష్, కౌడా శ్రీనివాస్, గుప్తా రాగుల భూమయ్య పటేల్ వెంకటేశ్వరరావు, బచ్చలి నాగరాజు, దర్జీ చంద్రం కిషోర్ గౌడ్, పాషా, మోహన్ నాయక్, కారోబార్ ఎల్లం పాల్గొన్నారు.

### గడపగడపకూ

## ‘శ్రీధర్ గుప్తా’ ప్రచారం.. ముమ్మరం

### అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపు

### 9వ వార్డు కౌన్సిలర్ పైడి శ్రీధర్ గుప్తా



**నర్సాపూర్, ఫిబ్రవరి 5 (ప్రజా జ్యోతి) :** పురపాలిక ఎన్నికల వేళ పట్టణంలో రాజకీయ సందడి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 9వ వార్డు కౌన్సిలర్ శ్రీధర్ గుప్తా తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గురువారం వార్డు పరిధిలోని ప్రతి ఇంటికీ వెళ్లి ‘గడపగడపకూ ప్రచారం’ నిర్వహించారు. వార్డులోని వీధివీధిన తిరుగుతూ శ్రీధర్ గుప్తా ఓటర్లను ప్రత్యక్షంగా కలుసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలుకుతూ, తమ సమస్యలను విన్నవిస్తున్నారు. ముఖ్యంగా మురుగు కాల్వల నిర్వహణ, వీధి దీపాలు, మంచినీటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు.ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుంటానని, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ అభ్యర్థి శ్రీధర్ గుప్తా పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహిస్తూ, ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.